

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 25 నవంబర్ 2023 | www.navatelangana.com

మబ్బుల.. గుబులు



- కల్లాల్లో ధాన్యం రాసులు
- రోడ్లెంట ఆరబోసే వీల్లేక ఇబ్బందులు
- కోత పనులకు వర్షం ఆటంకం
- చేళల్లో తడుస్తున్న పత్తి
- వర్షం కారణంగా రైతుల్లో ఆందోళన
- వేగంగా సాగని ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆకాశమంతా మబ్బులు కమ్మాయి. పలు చోట్ల వర్షం కురుస్తోంది. వాతావరణంలో వచ్చిన మార్పులతో వరిసాగు చేసిన రైతులు తిప్పలు పడుతున్నారు. కోత కోసి ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. కొంత ధాన్యం తేమ లేకుండా ఆరలేదు. వర్షంతో కోతకొచ్చిన పైర్లు కోసే పనులాగిపోయాయి. మబ్బులు, వర్షం వల్ల ఆరిన ధాన్యంలో తేమ శాతం పెరగడంతో కాంటా వేయట్లేదు. వర్షం వల్ల ధాన్యం కొనుగోళ్ల వేగంగా సాగడం లేదు. మార్కెట్లు, కల్లాలు, రోడ్లన్నీ ధాన్యపు రాసులతో నిండిపోయాయి. టార్పాలిన్లు, పట్టాలు కప్పినా వర్షానికి ధాన్యం తడుస్తోంది. ఖరీఫ్ సీజన్ పంటలు చేతికొచ్చే వేళ అకాల వర్షాలొస్తున్నాయి. అల్పపీడనం ఆవర్తనం వల్ల ఐదారు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ప్రాంతాల్లో రోజంతా మిగతా 2లో..

కార్మిక నాయకుడిని అసెంబ్లీకి పంపండి

- వలస కార్మికుల కోసం ప్రత్యేక కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం
- కిర్బీ పరిశ్రమ వద్ద సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్ ఎన్నికల ప్రచారం

నవ తెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల సమస్యలు తెలిసిన వారినే అసెంబ్లీకి పంపాలని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం వాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కిర్బీ పరిశ్రమ వద్ద జరిగిన సభలో మల్లికార్జున్ మాట్లాడుతూ గతంలో గెలిచిన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా అసెంబ్లీలో కార్మికులు, ప్రజా సమస్యలు ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రశ్నించేవారిని అసెంబ్లీకి పంపితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం అభివృద్ధి సీపీఎంతోనే సాధ్యమన్నారు. కార్మిక, ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం ముందుండి పోరాడుతున్న సీపీఎం అని అన్నారు. సుత్తె, కొడవలి చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో విజయం సాధిస్తే కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పారిశ్రామిక వార్డులలో కార్మికుల సంక్షేమం కోసం కార్మిక సంక్షేమ భవనం నిర్మాణాల కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం



కోసం బస్తీలలో కార్మిక వాడాలలో ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ ఏర్పాటు, ఈఎస్ఐ హాస్పిటల్‌ను 500 పడకలకు పెంచి అభివృద్ధి చేస్తామన్నారు. జిన్నారం, బొంతపల్లి, కాజిపల్లి ప్రాంతాలలో ఈఎస్ఐ డిస్పెన్సరీలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి మండలానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తానని తెలిపారు. కాలుష్య నియంత్రణ కోసం పోరాడుతానన్నారు. ప్రజలకు తాగునీరు, మిగతా 2లో..

చింత ప్రభాకర్ గెలవాలని

మెదక్ చర్చిలో ప్రార్థనలు



నవతెలంగాణ - మెదక్

సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ సంగారెడ్డి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో పాస్టర్లు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో చింతా ప్రభాకర్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు భరోసా ఇచ్చారన్నారు. నిరుపేదలకు అన్ని విధాలుగా ఆదుకున్నట్లు తెలిపారు. కులమత తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరువ చేశారన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలు చింత ప్రభాకర్‌కు అమూల్యమైన ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుదాస్, అమృత్ రాజ్, కుమార్, సమ్మయ్య, దానియల్ రాజ్, జాన్ భాస్కర్, జైపాల్, ప్రవీణ్, ఏసురత్నం, పౌల్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

రోడ్డుషోలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవర్గంలో నంగునూరు మండలంలోని ప్రజలు తెలంగాణ ఉద్యమంలో, అధికారంలోకి రావడానికి పైచేయిగా నిలిచారని, అదేస్థాయిలో మరోసారి ఆశీర్వదించాలని సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జరిగిన రోడ్డుషోలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు మీరందరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రభుత్వం చేపట్టే పథకాలను వివరించారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి,ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి,జడ్పీటీసీ తడిసిన ఉమా,



మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి,గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్‌రెడ్డి,

మిగతా 2లో..

బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి

నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నవ తెలంగాణ హత్నూర

బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి శుక్రవారం మండలంలోని రొయ్యపల్లి, అక్వంచగూడ, శేర్కాన్‌పల్లి, నాగారం, ఎల్లమ్మ గూడ, వడ్డేపల్లి, చింతల్ చెరు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లతో కలిసి మాట్లాడారు. పదేళ్లకాలం అధికారంలో ఉండి పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం ఉంచి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని



మిగతా 2లో..

పోలింగ్ సరళిని సూక్ష్మస్థాయిలో పరిశీలించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలింగ్ సరళిని సూక్ష్మస్థాయిలో పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. ఎన్నికలలో పోలింగ్ అతి కీలకమైనందున ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. జిల్లాలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలించడానికి నియమించిన మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్ కుమార్, నజీమ్ జై ఖాన్ మైక్రో అబ్జర్వర్లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల సంఘం నిబంధనలు తూచా తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు, డిఆర్ఓ నగేష్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య,సొసైటీ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి,దువ్వల మల్లయ్య, వెంకట్ రెడ్డి, పురేందర్, రాంచంద్రారెడ్డి, గోవిందారం రవి, శ్రీకాంత్ యాదవ్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లయ్య, కొండిల్ల రాజు, ఆకుబత్తిన రాము,బాలపోచయ్య దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నమ్మి మోసపోయే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. నర్సాపూర్ గడ్డపై మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్, ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్, చంద్ర గౌడ్, జడ్పిటిసి ఆంజనేయులు, ఎంపీపీనర్సింలు, పిఎసిఎస్ చైర్మన్,దుర్గారెడ్డి, దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రావు, ఎంపీటీసీలఫోరమ్ మండల అధ్యక్షుడు రాజేందర్, రమేష్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడిని అసెంబ్లీకి పంపండి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు రక్షిత మంచినీరు అందేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తానని, ఐటిఐని ఆధునీకరిస్తానని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఉపాధి హామీ పటిష్ట అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం అమలు కోసం కృషి చేస్తానన్నారు. దళిత వాడల్లో సామూహిక మహనీయుల భవనాలు నిర్మిస్తామని, వృత్తిదారుల వృత్తి రక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయిస్తానని హామీనిచ్చారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని, పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. వలస కార్మికుల కోసం అన్ని మండలాల్లో ప్రత్యేక కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల భవనాల నిర్మిస్తామని, స్వయం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, యూనియన్ జనరల్ సెక్రెటరీ విఎస్ రాజు, యూనియన్ నాయకులు తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, ఏడుకొండలు, మల్లేష్, మహేశ్వర్ రెడ్డి, లకన్, వెంకట్, సోమన్న, ప్రవీణ్, బిలాల్, శంకరయ్య, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

3975 పోస్టల్ బ్యాలెట్లు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉన్న పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు 3975 పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నారని కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 873 మంది, అందోల్ నియోజకవర్గంలో 623 మంది, జహీరాబాద్ నియోజకవర్గంలో 788 మంది, సంగారెడ్డి నియోజకవర్గంలో 1263 మంది, పటాన్‌చెరు నియోజకవర్గంలో 428 మంది చొప్పున పోస్టల్ బ్యాలెట్స్‌ను వినియోగించుకున్నారన్నారు.

మబ్బుల..గుబులు

(మొదటి పేజీ తరువాయి)

ముసురుతో కూడిన వర్షం పడింది. శుక్రవారం సైతం రోజంతా మబ్బులు కమ్మాయి. మరో రెండు మూడు రోజుల పాటు కూడా వర్షాలు కురిసే అవకాశమున్నందున రైతులు ఇబ్బంది పడనున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఇప్పటికే వరి కోత పనులు జోరుగా సాగుతున్నాయి. మరో పక్క పత్తి తీసే పనులు కూడా సాగుతున్నాయి. ఇతర పంటలు కూడా చేతికొచ్చే వేళ వర్షాలు కురుస్తుండంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ధాన్యం, పత్తి కొనుగోళ్లు కూడా సాగని పరిస్థితి ఉంది.

తడుస్తున్న ధాన్యం

వర్షాల వల్ల ధాన్యం తడుస్తోంది. మూడు జిల్లాల్లోనూ వరి కోతల పనులు జరుగుతున్న వేళ మబ్బులతో కూడిన వర్షాలు కురుస్తుండడంతో వరి కోత పనులు ఆగిపోయాయి. మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లు కూడా సాగట్లేదు. మెదక్ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో మూడు లక్షలకు పైగా ఎకరాల్లో వరి సాగైంది. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబులు రానున్నాయి. వీటిని కొనుగోలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 382 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లాలో 293950 టన్నుల ధాన్యం సేకరించేందుకు ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 210 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిద్దిపేట జిల్లాలోనూ 3.5 లక్షల టన్నుల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 270 కొనుగోలు కేంద్రాలను షురూ చేశారు. మూడు జిల్లాలోని అన్ని కేంద్రాల్లోనూ ధాన్యం కొనుగోలు పనులు జోరందుకున్న వేళ వర్షాలు పడడంతో ఆటంకమేర్పడింది. 35 శాతం వరకు ధాన్యాన్ని కాంటా వేశారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు రవాణా చేస్తున్నారు. మెదక్ జిల్లాలోనే అత్యధికంగా వరి సాగైంది. రెండు రోజులకు ముందు ఎండలు బాగా కొట్టాయి. దీంతో వరి కోత పనులు జోరుగా సాగాయి. వరి కోత కోసిన వెంటనే ధాన్యాన్ని రైతులు ఆరబోసుకున్నారు. రెండు మూడు రోజుల్లోనే ధాన్యం తేమ లేకండా ఆరడడంతో మార్కెట్‌కు తీసుకెళ్లారు. ఒక పక్క కోత పనులు మరో పక్క ఆరబోసుకోవడం, కాంటా వేయడం మూడు పనులు కూడా సాగేవి. వర్షాలు పడుతుండడంతో అన్ని పనులకూ బ్రేకులు పడ్డాయి. వర్షం పడడం, మబ్బులు కమ్మడంతో వరి కోత పనుల్ని ఆపేశారు. ధాన్యం రాసుల్ని కూడా పట్టాలతో కప్పేసుకున్నారు. ఎండలు కొడితే తప్ప వరి కోత పనులు జరిగే పరిస్థితిలేదు. మార్కెట్లన్నీ కూడా ఆరుబయటే ఉండడంతో ఎండిన ధాన్యాన్ని కూడా కాంటా వేయడానికి ఇబ్బందిగా ఉందని మార్కెట్ నిర్వాహకులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్న ప్రాంతాల్లోనే ధాన్యం కాంటా వేసే పనులు జరుగుతున్నాయి. మబ్బులు, వర్షం ఉన్న చోట్ల కొనుగోళు సాగట్లేదు.

పైర్లపై తడుస్తున్న పత్తి

వర్షం వల్ల విచ్చుకున్న పత్తి పైర్లపైనే తడుస్తోంది. పత్తి కాయలు విచ్చుకుని తెంపే దశలో ఉన్నాయి. 70 శాతం పత్తి కాయలు విచ్చుకున్నాయి. దీంతో రైతులు పత్తిని వేరే పనుల్లో ఉన్నారు. లేబర్ కొరత వల్ల పత్తి తీత పనులు వేగంగా సాగలేదు. వాతావరణం పొడిగా ఉండడమే కాక ఎండలు కాయడంతో రైతులు కాస్త తీరిగ్గా పత్తి ఏరుకోవచ్చనుకున్నారు. ఇంతలో అకాల వర్షం పడడం, మబ్బులు కాయడంతో పత్తి తీత పనులకు ఆటంకం కానుంది. సంగారెడ్డి జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో మెదక్‌లో 50 వేల ఎకరాల్లో సిద్దిపేటలో 3 లక్షల ఎకరాల్లో పతి సాగైంది. పత్తి పైర్లు ఏపుగా పెరిగి దిగుబడులు బాగానే వచ్చే వేళ వర్షాలు రావడంతో కాస్త నష్టం వాటిళ్లే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగం: వనజాత, డీఎస్ఓ, సంగారెడ్డి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వర్షం వల్ల కొంత ఇబ్బంది కల్గుతుంది. ధాన్యం తడవకుండా తార్పాలిన్లు, పట్టాలు కప్పుకుని జాగ్రతలు తీసుకోవాలని రైతులకు సూచిస్తున్నాం. భారీ వర్షాలు వస్తే మార్కెట్ షెడ్లు, గోదాముల్లోకి తరలించేలా చూస్తాం. ఇప్పటికే కోతల పనులు పూర్తికావచ్చాయి. ధాన్యం కాంటా వేసిన వెంటనే మిల్లులకు తరలించాం.

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- సీపీ ఎన్.శ్వేత



నవ తెలంగాణ-రాయపోల్

శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా విధులు నిర్వహించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అన్నారు. శుక్రవారం రాయపోల్, బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో విధుల గురించి పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేగంపేట, రాయపోల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక, సాధారణ, పోలింగ్ కేంద్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు, పటిష్టమైన బందోబస్తు గురించి సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన రోజు నుంచి బైండోవర్ కేసుల గురించి, నాన్ బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ సిబ్బంది చేయాల్సిన, చేయకూడని విధుల గురించి వివరించారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికలలో కేసులు నమోదైన వారిపై, చెడు నడతగల వారిని విడతలవారీగా బైండోవర్ చేయాలన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి రమేష్,తొగుట సీఐ కమలాకర్, బేగంపేట ఎస్ఐ అరుణ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి పాల్గొన్నారు.

పదో వార్డులో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మూడోసారి గజ్వేల్ ఎమ్మెల్యే రాష్ట్ర సీఎంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటారని పదవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రహీం అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి, గంగిశెట్టిరాజు, బండిఅరుణ్, నర్సింలు, యాదగిరి, రమేష్, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పై పోటీ చేస్తే ఈటల గొప్పవాడా

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేస్తున్నానని, దీంతో నేను గొప్పవాడిని అవుతానని బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భావించడం విడ్డూరంగా ఉందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిస్తే మళ్ళీ భూములు తీసుకుంటారని బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని ఇది ఆయనకు తగదు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రైతుల సంక్షేమ కోసం ప్రాజెక్టులకు భూములు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ జలాశయం నిర్వాసితులకు మరిన్ని బెనిఫిట్స్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావులు ఇప్పటికే హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. బిజెపి అభ్యర్థి ముసలి కన్నీరు ద్వారా ఓట్లు వస్తాయని అనుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు డిపాజిట్లు రావన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

రూ.126 కోట్లతో మండలం అభివృద్ధి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంజూరు చేసిన రూ.126 కోట్లతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారంలో బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా జీవనం సాగిస్తున్నారని..ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అధికారం అందించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కడగండ్ల కవిత,ఏఎంసీ చైర్మన్ చంద్రకళ పాల్గొన్నారు.

రద్దయిన మంత్రి హరీశ్ రావు రోడ్ షో

మానకొండూర్ నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్ రావు పర్యటన వర్షంతో ఖరారు అవ్వడంతో మండల బీఆర్ఎస్ నాయకుల ఏర్పాట్లు పూర్తి చేశారు. పర్యటన సమయానికి వర్షం కురియడంతో మండల కేంద్రంలో తలపెట్టిన మంత్రి హరీశ్ రావు రోడ్ షో కార్యక్రమం రద్దయింది.

కారు గుర్తు చూపిస్తూ ప్రచారం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని రాష్ట్ర అభివృద్ధి శ్రమించి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సీఎం కేసీఆర్‌కు ప్రజల మద్దతు ఉంటుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ కారు గుర్తును చూపిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కదుల్ల ఎల్లేషం, శ్రీరాం మల్లేష్, కన్నాయదవ్, గుండు మల్లేశం, శ్రీరాం కృష్ణ, ఎల్ల మల్లేశం, బాబు, ఖాసీం, షరీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లు, నర్సీలను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతోపాటు నర్సరీలను ఎంపీడీవో గణేష్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని యెనగండ్ల, మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, సంగాయిపేట, సీతారాం తండ, చిన్నఘనపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించామన్నారు. అలాగే ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనల మేరకు విద్యుత్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, దివ్యాంగులకు ర్యాంపులు వంటి వసతులు ఉన్నాయా లేదా అనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, ఈజిఎస్ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
శనివారం | 25-11-2023 | www.navatelangana.com

పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పదేళ్లలో జరిగిన అభివద్ధిని దృష్టిలో పెట్టుకొని మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కౌన్సిలర్ రాగి వనజఅశోక్ కోరారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ఆరో వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరుగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధ్యమైందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేరువ చేశారన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ అక్కా అంటే నేనున్నా అంటూ అందరికీ అందుబాటులో ఉండే పద్మాదేవేందర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు, కార్యకర్తలు సురేష్, కృష్ణ, శ్రీకాంత్, పీర్ సింగ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవ తెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని దాదాయపల్లి సర్పంచ్ పల్లవి కృష్ణ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల బాగోగులు కోరుతుందని, మేనిఫెస్టోను చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని చెప్పారు.

పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయని ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

పదేళ్లు అధికారంలో ఉండి మెదక్ నియోజకవర్గానికి ఏమి చేయని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ కట్టించలేకపోయారని, మెదక్ పట్టణానికి బైపాస్ రోడ్డు, మినీ ట్యాంక్ బండి, ఇంజనీరింగ్ కాలేజీ కూడా మంజూరు చేయించలేకపోయాంన్నారు. మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కాలేజీ, బస్ స్టాండ్, కస్తూర్బా హాస్టల్ మంజూరు చేయించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మెదక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్ కూడా శిథిలావస్థలో ఉందని ఏ కార్యాలయాలు కట్టించారో చూపెట్టాలన్నారు. ఇప్పటికైనా మెదక్ నియోజకవర్గం ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

స్వతంత్ర అభ్యర్థి చేకుర్తి లక్ష్మారెడ్డి ఇంటింట ప్రచారం



నవతెలంగాణ- వెల్దుర్తి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి చేకూరి లక్ష్మారెడ్డి శుక్రవారం మండల పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేరిలా శంషా రెడ్డి పల్లి తండా చర్లపల్లి తండా తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లతో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానన్నారు. మీ ఓటును తనకు వేసి గెలిపించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు గ్రామ గ్రామాన ఫంక్షన్ హాల్ నిర్మిస్తానన్నారు. యువతి యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి కంకణ బద్ధులై పని చేస్తానన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను నిలువు దోపిడీ చేశాయన్నారు. మాయమాటలతో మరోసారి మీ ముందుకు వస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మకుండా స్వతంత్ర అభ్యర్థి ఆయి తనను గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి పట్టణంలో జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ, ఆకుల సుజాత గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్, వార్డు సభ్యులు, వివిధ కమిటీల చైర్మన్లు బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ వాడలో, ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అమలు పరుస్తున్న, ప్రభుత్వ ఏర్పాటు అనంతరం అమలు పరచనున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 3 గంటల కరెంటు అంటుందని, బీజేపీ మోటార్లకు మీటర్లు అంటుందని, కేసీఆర్ మాత్రం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నారని వివరించారు. గత ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు చేసిన వాగ్దానాలలో ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదని, మళ్ళీ కొత్తగా మోస పూరిత మాటలతో ప్రజలకు మభ్య పెట్టాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి హయం లో జరిగిన అభివృద్ధిని వివరించి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు తప్ప ఆయన ప్రజలకోసం ఏమీ చేస్తారో చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ సారి రఘునందన్ నిజ స్వరూపం తెలుసుకున్నారని, చెరుకు శ్రీనివాస్ రెడ్డిని నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల ఝూటా మాటలు నమ్మి మోసపోవద్దని, మోస పోతే గోస పడతామన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. 30 తేదీన జరగబోయే ఎన్నికలలో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

తన జీవితం ప్రజాసేవకె అంకితం

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజి రెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

తన జీవితం ప్రజాసేవ కోసమే అంకితం చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజి రెడ్డి కాంగ్రెస్ నాయకులు అంజనేయులు గౌడ్, సుహాసిన్ రెడ్డి, పల్లె జయశ్రీ, శివకుమార్ గౌడ్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ పట్టణ ప్రజలు తనకు ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. మీరు ఆదరిస్తే నర్సాపూర్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. మన బ్రతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యమే రావాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు చెర వేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇస్తే ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదని మాయమాటలతో అన్ని కుల వర్గాలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో మీ ఓటుతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బుద్ధి చెప్పి పర్మనెంట్‌గా ఫామ్ హౌస్ కె పరిమితం చేయాలన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం శ్రీనివాస్ గుప్తా, దేవి సింగ్, రాధాకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, దొంతి రవి, రిజ్వాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి టీ ఎం కాలేక్, శ్రీపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మి ప్రజలను మోసపోవద్దని మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు కోరారు. శుక్రవారం మండలంలోని హవేలి ఘనపూర్, గాజిరెడ్డిపల్లి, గాజిరెడ్డిపల్లి తండ, బూరుగుపల్లి, మెట్టు తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం మైనంపల్లి రోహిత్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజల కు అర్థమైందని ఈసారి కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని చెప్పే బీఆర్ఎస్ మాటలు పట్టించుకోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు ఉచిత నాణ్యమైన కరెంట్ అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అభివృద్ధి చేసిన తర్వాతనే మళ్లీ ఓటు అడగడానికి మీ ముందుకు వస్తానన్నారు. సర్పంచులు సవిత శ్రీకాంత్, సుభాష్, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రామ్ చందర్ రావు, నాయకులు మహేందర్ రెడ్డి, కిషన్ గౌడ్, బాలకిషన్ రావు, మధుసూదన్ రెడ్డి, పరశురాం గౌడ్, బొజ్జ పవన్, రాజేష్, లెంక రాజు, మంజుల, సిద్ధగిరి గౌడ్, డాక్టర్ రాములు, శ్రీనివాస్ గౌడ్, అక్బర్, ఆదిల్ పాషా, పోశెట్టి, సుభాష్ నాయక్, సాయిబాబా, సతీష్ గ్రామాల ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సాపూర్ బీఆర్ఎస్‌లో ఓటమి భయం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఓటమి భయం మొదలైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు .శుక్రవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నర్సాపూర్‌లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు తండాలలో విచ్చలవిడిగా డబ్బులు, మద్యం పంచి ఓట్లు పొందాలని కుట్ర పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజల స్పందనను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఆంజనేయులు గౌడు సేవలను గుర్తించి ఏఐసీసీ జిల్లా అధ్యక్ష పదవిని కట్ట పెట్టడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు , నాయకులు కాంగ్రెస్‌లో చేరాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరాలనుకునే వారిపై మంత్రి హరీష్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తనకు మెదక్ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఎఐసీసీ, పీసీసీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సొంత గూటికి చేరిన ఎంపీపీ

నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ సొంతగూటికి చేరారు. ఇటీవల నర్సాపూర్‌లో సీఎం కెసిఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్‌ల సమక్షంలో తిరిగి ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నాయకులు మల్లేశం, ఆంజనేయులు గౌడ్, హకీం, సుదర్శన్ గౌడ్, మల్లేశం గౌడ్, ఉదయ్ కుమార్, వినోద పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని మేకల రామస్వామి అన్నారు. హైద్రాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన మెకానిక్ అసోసియేషన్ సమావేశంలో సంగారెడ్డి జిల్లా నుంచి ప్రతినిధిగా మేకల రామస్వామి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే సమక్షంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన రామస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు.

ఆవుల రాజిరెడ్డి విజయమే లక్ష్యంగా ప్రచారం



నవతెలంగాణ-కొల్చారం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయమే లక్ష్యంగా లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే అవినీతి అక్రమాలు అధికంగా జరిగాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఎదురుచూస్తున్న ప్రజలకు సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మెదక్

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో శుక్రవారం జిల్లా అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్దతిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని తెలియజేశారు. మెతుకు సీమలో 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, నవంబర్ 30న ఓటర్లు తమకు కేటయించిన పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

పద్మా దేవేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వంజరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వెంకటేశం తెలిపారు. మండల కేంద్రంలోని వంజరి సంఘం సభ్యులు శుక్రవారం రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షులు వై. వెంకటేశం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ హైదరాబాదులోని బోడుప్పల్‌లో వంజరి సంఘానికి ఎకరం స్థలం కేటాయించి, కోటి రూపాయలు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందుకు కృతజ్ఞతగా వంజరి సంఘం సభ్యులు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మావురం ప్రభాకర్, పిఏసిఎస్ చైర్మన్ పప్పుల బాపిరెడ్డి, వై వెంకటేశం, రామచంద్రం, జిట్టి చంద్రశేఖర్, సదాశివలింగం, ఆముదం సిద్ధ రాములు, కొండేరు ప్రభాకర్, రవి, కుమార్, ధనంజయ, శ్రీనివాస్, పాల్గొన్నారు

క్రాంతి కిరణ్ విజయం కోసం ప్రార్థనలు



నవతెలంగాణ-మునిపల్లి

అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండల్ బొడిశెట్టిపల్లి గ్రామంలో మైబు సుభాని దర్గాలో మైనార్టీ యువ నాయకులు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గెలుపు కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది . గ్రామ అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీ దత్తు. అప్సర్. రియాజ్. అక్రమ్. ఆమెరే. మరియు గ్రామ యువకులు. భారీ ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

- పార్టీలోకి ఆహ్వానించిన దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

బీజేపీకి చెందిన పలువురు నాయకులు శుక్రవారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు కృష్ణతో పాటు 200 మంది బీఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మెదక్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రాగి అశోక్, నరేష్, బట్టి వేణు, చంద్రమోహన్ గౌడ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతోపాటు నర్సరీలను ఎంపీడీవో గణేష్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని యెనగండ్ల, మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, సంగాయిపేట, సీతారాం తండ, చిన్నఘనపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించామన్నారు. అలాగే ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనల మేరకు విద్యుత్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, దివ్యాంగులకు ర్యాంపులు వంటి వసతులు ఉన్నాయా లేదా అనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, ఈజిఎస్ సిబ్బంది ఉన్నారు.

అలుకలు మాని పార్టీలోకి రావాలి

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





నవతెలంగాణ-టేక్మాల్

పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషించాలని అలక చెందిన నాయకులను ఎమ్మెల్యే చంటి కాక్రాంతి కిరణ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని, బోడుమెట్పల్లి, బర్ధిపూర్, మాల్యాపూర్, దాదాయపల్లి, కుసంగి, ధనురా, పాల్వంచ, ఏలా కుర్తి, గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి, పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతు బీమా, వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బసవేశ్వర సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా బీడు భూములన్ని సస్యశ్యామలమవుతున్నాయన్నారు. చేసిన అభివృద్ధిని చూసి గ్రామాలలో మహిళలు మంగళహారతులు పట్టి వీర తిలకాలు దిద్ది ఊరేగింపులు చేస్తూ, సగౌరవంగా ఆహ్వానిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముక్తార్, ఎంపీపీ చింత స్వప్న రవి, ఎన్ని సలీం, సర్పంచ్ నాయి కోటి సుప్రజా భాస్కర్, కమ్మరి సిద్ధయ్య, బొబ్బిలి సుధాకర్, ముదియాడ శ్రీశైలం, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కిష్టారెడ్డి, మొగల్ రెడ్డి, గన్నారం మాజీ సర్పంచ్ వసంత, ఈర్నాల దుర్గయ్య, బిక్షపతి, కరీ నరసింహులు, ఒంటి కూర సంజీవయ్య, శ్రీకాంత్, కోపరేటివ్ సహకార సంఘం అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, సర్పంచ్ శివకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులి మల్లేశం, కంది భాస్కర్, బూర్ల నర్సింలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆదర్శంగా హుస్నాబాద్

- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్





నవతెలంగాణ-కోహెడ

అభివృద్ధికి ఆదర్శంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని తంగళ్ళపల్లి, కూరెళ్ళ, ధర్మసాగర్‌పల్లి, వెంకటేశ్వరపల్లి ఆమ్లెట్ గ్రామం షేర్ ఆలీనగర్‌లలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు కోలాటాలతో, డప్పుచప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మోయతుమ్మెద వాగు, ఎల్లమ్మవాగు, పిల్లివాగులపై 8 చెక్ డ్యాములు 62 కోట్ల వ్యయంతో నిర్మించి నీటిని నిల్వ చేసుకోవడంతో వేల ఎకరాలు సస్యశ్యామలమై పచ్చని పంటలు పండుతున్నాయన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. పలు గ్రామాల నుంచి సుమారు 60 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, సర్పంచ్‌లు గాజుల రమేష్, పాము నాగేశ్వరిశ్రీకాంత్, లోనె సుజాత మల్లేశం, తోట భాగ్యలక్ష్మి ఆంజనేయులు, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కోఆప్షన్ సభ్యులు ఎండీ ఖదీర్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు సైఫోద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, నాయకులు బబ్బురు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలకు బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-తొగుట

మాయ మాటలు చెపుతున్న బీజేపీ, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎంపీ బీబీ పాటిల్ తనయుడు పృథ్వీకృష్ణారెడ్డిలు కోరారు. శుక్రవారం మండలంలోని కాన్గల్‌లో ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తున్నారన్నారు. చివరి శ్వాస వరకు ముత్యంరెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉన్నారని, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ముత్యం తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మూలంగా ఆయన ఆత్మ క్షోభిస్తుందన్నారు. రాష్ట్రంలో మూడోసారి సీఎం కేసీఆర్ రావడం ఖాయమన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొమల కొమురయ్య, సర్పంచ్ ప్రేమలా చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాదరం మల్లయ్య,గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ముడికే కనకయ్య, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ యువజన విభగం నాయకులు,గ్రామ కుల సంఘ పెద్దలు, గ్రామ మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ దళిత సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్‌లు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు మంద రాజయ్య, పొన్నాల శంకర్, కోహెడ వెన్నెల వికలాంగుల సమితి మండల అధ్యక్షుడు చిట్యాల సంపత్ , గ్రామశాఖ ఉపాధ్యక్షుడు వేల్పుల జాన్, తలారి నర్సయ్య, గ్రామశాఖ ఆర్గనైజర్ ఆరే జగదీష్, నాయకులు వేల్పుల నారాయణ, వేల్పుల లక్ష్మీనారాయణ, బందెల రాజమౌళి, రవితేజ, రాజేంద్రప్రసాద్, రాములు, రమేష్, మల్లయ్య, ధర్మయ్య, ఎల్లయ్య పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు గెలిపించాలని ప్రచారం చేశారు. తొమ్మిది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఇతర పార్టీల మాయమాటలు నమ్మవద్దని ఓటర్లను కోరారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, సీనియర్ నాయకులు మంద రవీందర్, సుకుమార్‌రావు, లింగాచారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, ఉపసర్పంచ్ యాద అశోక్, వేల్పుల జాన్, వేల్పుల లక్ష్మినారాయణ, బందెల రాజమౌళి, బబ్బురు శ్రీనివాస్, తలారి నర్సయ్య, పొన్నాల బిక్షపతి, రాజమౌళి, బస్వరాజు రాకేష్, నరేష్, పవన్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌కు మద్దతుగా నాయీ బ్రాహ్మణుల వినూత్న ప్రచారం





నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా శుక్రవారం వినూత్న ప్రచారం నిర్వహించారు. సెల్లో షాపులలో కటింగ్, షేవింగ్ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చింతా ప్రభాకర్‌ను గెలిపియాలని షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లక్డారం మాణిక్ ప్రభు కారు గుర్తుపై ఓటు వేసి చింతా ప్రభాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపియాలని కోరారు. నాయీ బ్రాహ్మణులకు జిల్లా కేంద్రంలో కమిటీ హాల్‌కు స్థలం కేటాయిస్తూ నిధులు రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి చింతా ప్రభాకర్ ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో మామిళ్ళ నాగభూషణం నాయి వీరన్న నాయి, అంజన్న నాయి, మురారి నాయి, గోపాల్ నాయి, చరణ్ నాయి, సత్తయ్య నాయి, శ్రీశైలం నాయి, రాము నాయి, చెర్యాల ఆంజనేయులు నాయి, చీమలదరి శేఖర్ నాయి తదితరులు పాల్గొన్నారు.

అదేవిదంగా కందిలో డోర్ టు డోర్ టిఆర్ఎస్ పార్టీ కాన్వాసింగ్ లో పాల్గొన్న కంది మండల్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ మహేందర్ గారు మరియు బి మల్లేశం బిక్షపతి టీ మల్లేష్ సురేష్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

మల్లన్నసాగర్ బాధితులందరికీ అన్ని ప్యాకేజీలు ఇప్పిస్తా

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మల్లన్న సాగర్ ముంపునకు గురైన ప్రతి గ్రామస్తుడికి ప్యాకేజీలు త్వరలోనే అందుతాయని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో సమస్యలు ఉండడం సహజమేనన్నారు. ముంపు బాధితుడు అయితే చాలు అన్ని ప్యాకేజీలకు అర్హుడని వారికి తెలిపారు. కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ కోసం భూములు కోల్పోయిన అందరికీ సీఎం కేసీఆర్ అండదండలు ఉన్నాయన్నారు. ఏ ఒక్కరు అన్యాయానికి గురికాకుండా అన్ని ప్యాకేజీలు అందించవలసిన బాధ్యత సీఎం కేసీఆర్ తీసుకున్నారన్నారు. ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కొంటున్న అసెంబ్లీ ఎన్నికల అనంతరం అందరికీ దగ్గరుండి ప్యాకేజీలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. సీఎం కేసీఆర్ కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగిశెట్టి రవీందర్, తోట శ్రీనివాస్, గడియారం స్వామి, ఉమేష్ యాదవ్, కనకయ్య, డాక్టర్ నర్సింలు, రాజయ్య, యాదగిరి, స్వామి, రాజు, వెంకటేశం, అశోక్, రామస్వామి మహిళలు, తదితరులు పాల్గొన్నారు

పూటకో పార్టీ మార్చే కొమ్మూరిని నమ్మొద్దు

- బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి




నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పూటకో పార్టీ మార్చే వ్యక్తి అని ఊసరవెల్లిలా మాటలు మారుస్తూ ఉంటాడని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని లద్నూరు, మర్మముల, ధర్మారం, సలాక్‌పూర్, గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మర్మముల గ్రామంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్, ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్ రెడ్డికి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి అభివృద్ధి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ల పాలనలో అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎన్నికలు రాగానే పూటకో పార్టీ మారుస్తూ ఊసరవెల్లిలా రంగులు మారుస్తాడని అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మి ఓటు వేయొద్దన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి తన కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచులు జీడికంటి సుదర్శన్,ఊట్ల రవీందర్ రెడ్డి, దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, రేబర్తి పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. జిల్లా సమకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాల సాధారణ పరిశీలతో రెండవ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు. జిల్లా మాస్టర్ ట్రైనర్ ప్రధాన అధికారి అయోధ్య రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం పరిశీలకులకు కేటాయించిన క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో అన్ని సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల దూరంలో ఎలాంటి పొలిటికల్ పార్టీ పోస్టర్, ఫ్లెక్సిలేవి లేకుండా చేసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ లలో ఓటింగ్ కంపార్ట్మెంట్, ఫర్నిచర్, ఎలక్ట్రిసిటీ, రాంప్, సైన్ బోర్డులు, వాటర్ ఫెసిలిటి వంటి వాటిని పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మరియు మైక్రో అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ సత్యజిత్, ఎలక్షన్ సూపర్డెంట్ రామేశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా గజ్వేల్ మున్సిపాలిటీ

- 15 వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రాష్ట్రంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. గురువారం వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజల అభివృద్ధి తన ధ్యేయంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి అధిక మెజార్టీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్రె సాయి రెడ్డి, తుమ్మ నరసింహులు, మామిడి నరేష్, కుర్రే మహేందర్ రెడ్డి, మామిడి సురేష్, కుర్రె కరుణాకర్, మర్రి స్వామి, బెదిరమైన కుమార్, ఎల్ల శ్రీనివాస్, ఎల్ల వెంకటేశం, బోయిని యాదయ్య, కొంగాల వేణు, కోణమైన రమేష్, పాసికంటి శ్రీనివాస్, ఆడెపు నాగరాజు, ఎల్ల స్వామి, జంగాపల్లి మధు, పూదరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దోమడుగులో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గుమ్మడిదల

సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరుతూ శక్రవారం గుమ్మడిదల మండలంలోని దోమడుగు, బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో వివిధ సంఘాలు, కార్మిక నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. సీపీఎం మ్యానిపెస్టో, కరప త్రాలను ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్మికుల సమస్యలపై పోరా టం చేసి పరిష్కరించడానికి సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్ పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఏ.మల్లేశం, హుస్సేన్, రవి, జగన్ పాల్గొన్నారు.

అత్త కోసం అల్లుడి ప్రచారం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ బిఆర్ఎస్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని 12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి అల్లుడు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంతోష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి నాగేష్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ఉద్యోగుల సదస్సు

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్



నవతెలంగాణ-మెదక్

వంద శాతం ఓటింగ్ లక్ష్యంలో భాగంగా కర్మచారి కళ్యాణ్ మిషన్ పేరుతో శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ఉద్యోగుల సంక్షేమ సదస్సు నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ తెలిపారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్ లో మాట్లాడుతూ.. ఉద్యోగుల సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా, టీఎన్జీవోల కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ రానున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులందరూ పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ ఉన్నారు.

ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలి



నవతెలంగాణ-దుబ్బాక

సీఎం కేసీఆర్ సాంధ్యంలోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత అన్నారు. సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి, 10, 11 వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్‌తో కలిసి రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్, 10, 11 వార్డుల అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్, ఆస రవి, శ్రీనివాస్ యాదవ్, కూరపాటి వెంకటేష్, ఏర్రగుంట ప్రసాద్, బడుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కనిపిస్తే ఓటు వేయండి

- కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో అభివృద్ధి కనిపిస్తే కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను గెలిపించాలని 16వ వార్డు కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ ప్రజలను కోరారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. 2014కు ముందు ఉన్న పరిస్థితి, 2014 తర్వాత గజ్వేల్ అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ప్రజలంతా కేసీఆర్ వైపే ఉన్నారన్నారు.

పోటాపోటీగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం పోటా పోటీగా ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం నర్సాపూర్‌లో కూరగాయల సంత కావడంతో వివిధ గ్రామాల నుంచి సంతకు వచ్చిన ప్రజలను బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిలు పోటా పోటీగా తమకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. శుక్రవారం ముస్లింలు మసీదులో ప్రార్థనలు చేసి బయటకు రాగానే తమకు ఓట్లు వేయాలంటూ ముస్లింలను కోరారు.

టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి పోటీలకు నర్మెట విద్యార్థులు

నవతెలంగాణ-నంగునూరు

టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి పోటీలకు నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 23న సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లా టెన్నికాయిట్ క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్ -17 బాలుర విభాగంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. రెండవ స్థానంలో గెల్లు పవన్, మూడో స్థానంలో పోచమ్మకాడి పిల్లి శివకుమార్, నాలుగో స్థానంలో బాదరబోయిన ప్రదీప్ నిలిచారు. అండర్ -17 బాలికల విభాగంలో మూడవ స్థానంలో భీమగోని శ్రీజాస్మిని, నాలుగో స్థానంలో పుట్ట దివ్య నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు, నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ తెలిపారు. క్రీడాకారులకు చక్కటి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ ను అభినందించారు. అదే విధంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైనటు క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ డాక్టర్ వెంకన్న, పాఠశాల క్రీడా సమైక్య సిద్దిపేట జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి శ్రీనివాస్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, గణేష్ ప్రభాకర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, శివయ్య గఫూర్ నరేందర్ లలిత శిల్ప చంద్రకళ, సీఆర్పీ రేణుకలు అభినందించారు ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



వివాహోల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

తొగుట మండల కేంద్రానికి చెందిన సత్తు యాదయ్య కుమారుడు వినోద్, విద్య శ్రీ వివాహం దౌల్తా బాద్ మండలంలోని దొమ్మట గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు, నాయకులు పబ్బతి మల్లారెడ్డి, రేపాక తిరుపతి, బాల్ రాజు, తిరుపతి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతి గుర్తుకే ఓటేయాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో 19, 20, 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దరిపల్లి చంద్రం, డాక్టర్ సూర్య వర్మ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అమలుచేసే సంక్షేమ పథకాలను విస్తృతస్థాయిలో ప్రచార చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు షాబుద్దీన్, కొలన్ నరేష్, దాస అంజయ్య, పాల్గొన్నారు.

పల్లా గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-చేర్యాల

జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు నమూనా బ్యాలెట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్నేపల్లి చంద్రం, రాజ బాబు,నరేష్ గౌడ్, రవి,శ్రీనివాస్, నరేష్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఓటును అమ్ముకోవద్దు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

డబ్బుకి ఓటును అమ్ముకుంటే బతికున్న శవాలతో సమానమని జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఫోటోలు అమ్ముకోవద్దని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగలకంటే హీనమైపోతామన్నారు. మన ఓట్లతో గెలిచే నాయకులు దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే, భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందన్నారు. గజ్వేల్‌లోని గాంధీ చౌక్ దగ్గర 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం అంటూ పోస్టర్లను విడుదల చేశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు వంశీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గోల, ప్రశాంత్, క్రాంతి పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన చేపట్టాలి

- డీఆర్డీఓ జయదేవ్ ఆర్య సూచన

నవతెలంగాణ-బెజ్జంకి : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లను త్వరితగతిన చేపట్టాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్య సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్, దాచారం, గుగ్గిల్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఓ జయదేవ్ ఆర్య అకస్మికంగా సందర్శించి కొనుగోలు కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. కొనుగోలు చేసిన వరిధాన్యం వివరాలను త్వరత్వరగా చేసి టాబ్ ఎంట్రీ చేసి రైతులకు సహకరించాలని సూచించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విద్యాసాగర్, ఏపీడీ ఓబులేసు, సీసీలు పద్మ, తిరుపతి, అయా వీఓఏలు పద్మ, లావణ్య పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్, కామారెడ్డిలలో పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలని ఓయూ జేఏసీ చైర్మన్ మందల భాస్కర్ కోరారు. శుక్రవారం గజ్వేల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమస్యలు ఆయన మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పభుత్వ ఏర్పాటుకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. శాతవాహన యూనివర్సిటీ జేఏసీ ఫౌండర్ చైర్మన్ చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ కేసీఆర్ అంటేనే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు అన్నారు. రైతే రాజు కావాలనుకుని రైతును రాజును చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈటేల ఇంటికే పరిమితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు అరుణ్ కుమార్, రాజశేఖర్, అశోక్, అభిలాష్, గాలింక నరసింహులు, తుమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్వి గజ్వేల్ మండల అధికార ప్రతినిధి ఐల పవన్ కుమార్, కౌన్సిలర్ బొగ్గుల చందు మన్నే ప్రభాకర్ గద్ద స్వామి బైరం శివకుమార్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గజ్వేల్

ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త బీఆర్ఎస్ పార్టీ తరపున శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక వాసవి పారాయణంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ లక్షకు పైగా మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, కైలాస ప్రభాకర్, తోట బిక్షపతి, ఎర్రం శ్రీనివాస్, ఎస్‌సీ సంతోష్, ఆత్మెళ్ళి రవి, శ్రవణ్, విజయ్, వెంకటేష్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల సంక్షేమానికి కేసీఆర్ కృషి



నవతెలంగాణ-గజ్వేల్

ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, ఆర్యవైశ్య ఫెడరేషన్ నాయకులు నేతి చిన్న సంతోష్ కుమార్, కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆర్యవైశ్యులు గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, వ్యాపారులతో కలిసి కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుల కృషితో గజ్వేల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మగౌరవ భవన చేపట్టినట్లు వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, నాచారం డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌కు ఓటు వేసేందుకు తీర్మానం



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తామని టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లోనాయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ వాళ్ళ గురించి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

మండలంలోని ఘనపూర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన ఆకారం పోచవ్వ ఇటీవల అనారోగ్యంతో బాధపడు తూ మృతి చెందారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించామని ఎంపీటీసీ కొమ్ము శరత్, రైతూ బంధు మండల కన్వీనర్ బోదనం కనకయ్యలు తెలిపారు. మార్కెట్ కమిటీ సభ్యులు కొమ్ము కిషన్,మండల బీఆర్ఎస్ యువజన ప్రధాన కార్యదర్శి కొమ్మ శేఖర్, బీఆర్ఎస్ బూత్ అధ్యక్షులు గణేష్, గౌడ సంఘం అధ్యక్షులు కనకయ్య, చందు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులను కలిసిన పల్లా



నవతెలంగాణ-మద్దూరు

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు ఖజా ఆరిఫ్‌తో కలిసి తనకు ఓటు వేయాలని మండల కేంద్రంలోని మైనార్టీ నాయకులను అభ్యర్థించారు. తనను జనగామ ఎమ్మెల్యేగా గెలిపిస్తే జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

మండలంలో జోరుగా వర్షం



నవతెలంగాణ-నంగునూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో శుక్రవారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. గురువారం అంతంత మాత్రంగానే కురిసిన వర్షానికి తోడు శుక్రవారం మధ్యాహ్నం నుంచి వర్షం దంచికొట్టింది.కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి పోయాయి. రోడ్ల మీద ఆరబెట్టినా ధాన్యం కాపాడుకోవడానికి రైతులు ఉరుకులు పరుగులు తీశారు. అంతే కాదు కోతకు వచ్చిన వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అకాలంగా కురిసిన వర్షానికి కూరగాయ ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొన్నారు. వర్షానికి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నంగునూరు తహశీల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శనివారం | 25-11-2023 | www.navatelangana.com

ఘనంగా కాకతీయ బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

రిజర్వ్ బ్యాంక్ నిబంధన మేరకు కాకతీయ బ్యాంక్ స్థాపించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి బ్రాంచ్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ బ్యాంక్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎండి సంజీవరెడ్డి మాట్లాడుతూ కాకతీయ బ్యాంకు స్థాపించి 25 సంవత్సరాలు ఖాతాదారులకు సేవలు అందించడం ఎంతగానో గర్వంగా ఉందని తెలిపారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా ప్రత్యేకంగా డిపాజిట్ స్కీం లను ఏర్పాటు చేశామని తెలిపారు. కనీస డిపాజిట్ 10 లక్షలు కాలపరిమితి 37 నెలలని వడ్డీ రేటు 10 శాతం అందిస్తామని తెలియజేశారు. అన్ని బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ రేట్లు ఇస్తున్న ఏకైక బ్యాంక్ కాకతీయ బ్యాంక్ అని తెలిపారు. ఆసక్తి కలవారు సంగారెడ్డి బైపాస్ రోడ్డు గల రిలయన్స్ మార్ట్ పక్కల బ్రాంచ్ సంప్రదించగలరని కోరారు. ఒక్క సంవత్సరం పైబడిన డిపాజిట్ లపై వృద్ధులకు, వికలాంగులకు, ఎక్స్ ఆర్మీ, వితంతువులకు .50% అధిక వడ్డీ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. లాకర్స్ సదుపాయం ఉందని



అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ జి. మొగులయ్య, ఖాతాదారులుపాల్గొన్నారు.

వైద్య చికిత్సకి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన ముస్లిం లివర్ సమస్యతో గత ఐదు నెలలుగా ఇబ్బంది పడుతున్నాడు. హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నాడు. అతను డ్యూటీకి వెళ్తేగాని ఇల్లు గడిచే పరిస్థితి. అతనికి లివర్ ప్రాబ్లం రావడంతో ఇంటికి పరిమితం అయ్యాడు. ఓనర్ ఇంటి అద్దె కట్టుమని ఒత్తిడి చేస్తున్నాడు. ఏం చేయాలో తెలియక బాధపడుతూ అతని భార్యత పక్కన కాలనీ వాళ్లతో చెప్పుకుంటూ ఏడుస్తోంది. ఆనంద్ కృష్ణారెడ్డిని కలవండి.. ఏదైనా సాయం చేస్తాడని కాలనీవాసులు ఆమెకు సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని కే జే ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెప్పడంతో వెంటనే వారి ఇంటికి వచ్చి పరామర్శించారు. చలించిపోయిన బీఆర్ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఓనర్కు అద్దె చెల్లించారు. మూడు నెలలకు సరిపోయే కిరణ సామగ్రి ఇప్పించారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా ఉండండి. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తనవంతు సాయం చేస్తానని వారికి భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కబ్జాలకు పాల్పడ్డారనడం అవాస్తవం

నవతెలంగాణ-గుమ్మడిదల

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిపై బీఎస్పీ అభ్యర్థి లీల మధు ముదిరాజ్ తప్పుడు ఆరోపణలు చేయడం తగదని, ఎమ్మెల్యే కబ్జాలకు పాల్పడ్డారనడం అవాస్తవమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మంబాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నీలం మధుకు చిత్తశుద్ధి ఉంటే మంబాపూర్ గ్రామానికి వచ్చి గూడెం మహిపాల్‌రెడ్డి కబ్జా చేసిన స్థలాన్ని చూపిస్తే ఎమ్మెల్యేను గ్రామానికి రానివ్వమన్నారు. కబ్జాలకు పాల్పడని వ్యక్తిపై రాజకీయ లబ్ధి కోసం బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించడం తగదన్నారు. పటాన్చెరువు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి క్షమాపణ చెప్పి



గ్రామంలో అడుగుపెట్టాలని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్ వార్డు సభ్యులు యాట దయానంద్, మద్దూరి లక్ష్మణ్ ముదిరాజ్, నాయకులు సాయి యాదవ్, మహమ్మద్ కరీం, కంచర్ల సుదర్శన్, రవీందర్, ప్రభాకర్, భాస్కర్ గౌడ్, మల్లెపల్లి సాయిలు, నల్లవల్లి మహేష్, మద్దూరు శ్రీనివాస్ ముదిరాజ్, మద్దూరి భాషయ్య ముదిరాజ్, సిహెచ్ భాస్కర్, కమ్మరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నామా రవికిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని బాగారెడ్డిపల్లి 13వ వార్డు వొడ్డెర బస్తీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి సుమారు 100 మంది యువ నాయకులు బీఆర్ఎస్‌లో చేరినట్లు మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతు తెలుపుతూ ఆయన తనయుడు మిథున్‌రాజ్ సమక్షంలో దశరథ్, మోహన్, నవీన్, మహేష్, వెంకట్, వేణు, అశోక్, తరుణ్, రాజు, అజయ్, వాసు, భీనప్ప, రవి, కృష్ణ, రవి, శివ, సుమారు 100 మంది వడ్డెరాజుల సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాగారెడ్డిపల్లి మాజీ కౌన్సిలర్ బండి మోహన్, ఎస్సీ సెల్



పట్టణ అధ్యక్షులు శివప్ప, బీఆర్ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాకేష్, వార్డు ఆధ్యక్ష్యులు పి.రాజు, బాగారెడ్డిపల్లి వడ్డె రాజుల సంఘం నాయకులు వెంకట్, శేఖర్, గుంజ నాగేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని 3వ వార్డు మల్లన్న కాలనీలో శుక్రవారం ముదిరాజ్ కులస్తురాలు పిట్ల నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్ ఆదేశానుసారం మృతురాలి కుటుంబ సభ్యులకు ముదిరాజ్ సంఘం నాయకులు ఉలువల వెంకటేశం, గంగారం, జోగయ్య, రాజు, రాములు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జిన్నా విజయ్ కుమార్ రూ.5 వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

జహీరాబాద్‌లో గెలిచేది కాంగ్రెస్

నవతెలంగాణ-కోహీర్

జహీరాబాద్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్సేనని ఆ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. 'వస్తున్నా.. మీ కోసం' కార్యక్రమంలో భాగంగా మండలం పరిధిలోని మద్రి, గురుజువాడ, రాజనెల్లి, పిచారగడి, పిచారగడి తండా, మాచిరెడ్డిపల్లి, ఖానాపూర్, కొత్తూర్(బి), సజ్జపూర్, దిగ్వాల్, చింతలగట్టు, కొత్తూర్ (డి, కవేలిలో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ సభ సాక్షిగా బీఆర్ఎస్ ఓటమిని కేసీఆర్ ఒప్పుకున్నారని అన్నారు. తాను పుట్టిన ఈ గడ్డ రుణం తీర్చుకునేందుకు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానన్నారు. జహీరాబాద్‌లో ఏ పార్టీ గెలుస్తదో ఆ పార్టీయే రాష్టంలో అధికారంలోకి వస్తుందని కేసీఆర్ అన్నాడని జహీరాబాద్‌లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని తెలిపారు. ఇక్కడి చెరుకు రైతుల సమస్యలపై, షుగర్



ఫ్యాక్టరీ, నారింజ ప్రాజెక్టులపై కేసీఆర్ ఒక్కమాట కుడా పలకలేదన్నారు. ఇక్కడి ఎమ్మెల్యేకు, కేసీఆర్‌కు రైతులపై చిత్తశుద్ధి లేదన్నారు. ఎమ్మెల్యే మాణిక్‌రావును గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత హరీశ్‌రావు తీసుకుంటాడని కేసీఆర్ సభలో చెప్పాడని, తాను గెలిస్తే ఎవ్వడో అభివృద్ధికి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. తానే ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. మండలం అధ్యక్షులు రాంలింగ రెడ్డి, జెడ్పిటీసి రాందాస్ ఎంపీపీ మాధవి. హర్షత్ ఉగెల్లి రాములు. షాకిర్‌అలీ, వైసీఎం పిపి శోకతల్లి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి



నవతెలంగాణ-న్యాల్‌కల్ :

బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేసామని పలువురు నాయకులు అన్నారు. కల్‌బెం0మల్ గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, సర్పంచ్ మహిపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాహుల్ పాటిల్, జైసింగ్, బక్కారెడ్డి, సుమంత్, సతీష్, పాండురంగా రావు మార్తప్ప ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే రుణమాఫీ

నవతెలంగాణ న్యాల్‌కల్ : కాంగ్రెస్‌తోనే రూ.రెండు లక్షల రుణమాఫీ సాధ్యమని రేజింతల్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు నల్లవల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రేజింతల్ గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇతర పార్టీ నుంచి బాల్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ చేరారు. నల్లవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సిరాజొద్దీన్, పాండు, తిరుపతిరెడ్డి ఉన్నారు.

తెలంగాణకు కుట్రదారు కేసీఆర్

నవతెలంగాణ-జోగిపేట, పుల్కల్

తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిండా ముంచిందని, తెలంగాణకు కేసీఆర్ కుట్రదారు అని దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం అందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండల్ సుల్తాన్పూర్ లో జరిగిన తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ గర్జన సభలో అయన మాట్లాడారు. ఐఏఎస్ అధికారి బిశ్వాల్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 1,92 వేల ఉద్యోగాలు ఖాళీగా నివేదిక ఇచ్చిందని, వాటిని భర్తీ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగులకు పేపర్ లీకేజీలతో కడుపు కొట్టారన్నారు. పది సంవత్సరాలుగా అవినీతిలో కురుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియామ కాలలో స్థానికు లకే 50 శాతం కేటాయి స్తామన్నారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు రెండు సంవత్సరాల లో భర్తీ చేస్తుందన్నారు. ఈ నెల 26న జోగిపేటలో కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ సభను నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉద్యమ నాయకుడు విట్టల్, దామోదర కూతురు త్రిష, జిల్లా, మండల, గ్రామ శాఖల నిరుద్యోగ సంఘాల నాయకులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలను భయబ్రాంతులకు గురి చేస్తే ఫిర్యాదు చేస్తాం



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

కాంగ్రెస్ కార్యకర్తలను భయబ్రాంతులను గురి చేస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ నాయకుడు శివసాయి జెట్‌లింగం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీలకు చెందిన కొందరు కాంగ్రెస్ కార్యకర్తలను, ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

సభాస్థలిని పరిశీలించిన రాహుల్ కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

ఈ నెల 27న జోగిపేట శివారులో చేపట్టనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభ ఏర్పాట్లను శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, నాయకులు శివశేఖర్, వెంకటేశం, నాగరత్నం గౌడ్, మహేష్ యాదవ్, నాగరాజు, అశోక్, నరేష్, మల్లేశం, సాయి పాల్గొన్నారు.

రేపు జోగిపేటలో రాహుల్‌గాంధీ సభ



నవతెలంగాణ జోగిపేట

ఈ నెల 26న జోగిపేట శివారులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచార సభ ఏర్పాట్లను శుక్రవారం అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ పరిశీలించారు. రాహుల్‌గాంధీ సభను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ డాక్టర్ వీరన్న, నాయకులు సురేందర్‌గౌడ్, చిట్టిబాబు, ప్రవీణ్, సురేష్, నాగరాజు, వెంకటేశం, మధుసూదన్ రెడ్డి, రమేష్ గౌడ్ ఉన్నారు.

చేయి గుర్తుకు ఓట్టెయ్యాలని ప్రచారం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కాంగ్రెస్‌ను గెలిపించాలని, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తుల సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ శంకర్ అన్నారు. నారాయణఖేడ్ మండలం అనంతసాగర్, సిర్గాపూర్ మండలం ఉజలాంపాడ్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కల్యాణ లక్ష్మికి రూ.లక్షతో పాటు తులం బంగారం తదితర పథకాలను ఓటర్లకు వివరించారు. సిర్గాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్ రమేష్ చౌవాన్ ఎంపీపీ అధ్యక్షులు శివరాథోడ్, హన్మంతు, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, హనుమారెడ్డి, నాగిరెడ్డి శివారెడ్డి, లోకేష్ రెడ్డి గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ వినోద్ పటేల్ పాల్గొన్నారు.

బడెంపేటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కోహీర్

మండలంలోని బడెంపేటలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు, ఎంపీ బిబి పాటిల్, ఎమ్మెల్యే మణిక్‌రావు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మొహమ్మద్ జావిద్, బాబా శర్ఫుద్దీన్, చిలకల సురేష్, బాయికడి రాజు, మర్పల్లి నర్సింలు, జైపాల్ సింగ్‌రాథోడ్, కోహిర్ శంకర్ మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

జోగిపేటలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌కి మద్దతుగా శుక్రవారం జోగిపేట మున్సిపల్ పరిధిలోని 11, 12వ వార్డుల్లో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, నాయకులు శివ, శేఖర్, సునీల్ కుమార్, శంకర్, నాగరాజు, మహేష్ యాదవ్, అశోక్, నరేష్ పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ మ్యానిఫెస్టోపై అవగాహన



నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు తోడుగా 16 అంశాలతో కూడిన చింతా ప్రభాకర్ స్వతంత్ర మ్యానిఫెస్టోను మీడియా ద్వారా ప్రజలకు వివరించారు. సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ యువ నాయకులు శ్రావణ్‌రెడ్డి, వాజిద్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు చింతా ప్రభాకర్ మ్యానిఫెస్టో చేయవేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కే.శ్రావణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి వాజిద్, అన్వేష్, బీఆర్ఎస్ నాయకులు భారత్ గౌడ్, నాగరాజు, దిలీప్, అసద్, సోహైల్, ఒమర్, మతీన్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మెదక్

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో శుక్రవారం జిల్లా అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలన్నారు. మెతుకు సీమలో 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, నవంబర్ 30న ఓటర్లు తమకు కేటయించిన పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మల్లన్నసాగర్ ముంపు గ్రామాలు, ఆర్ అండ్ ఆర్ కాలనీ, ఏటిగడ్డ కిష్టాపూర్, వేములఘాట్, పల్లెపహాడ్ గ్రామాలలో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎఫ్డీసీ చైర్మన్ బూరుగుపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మల్లన్నసాగర్‌లో ముంపునకు గురైన గ్రామాలకు పూర్తి న్యాయం చేసేందుకే సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు దామరంచ ప్రతాపరెడ్డి, సిద్ది పేట బాలయ్య, గుగులోతు చిన్న రజిత గోవిందు, ఉప సర్పంచులు సింగరమైన లలిత నాగరాజు, పెద్ది బాలకిషన్, నాయకులు సిద్దిపేట ఎల్లం, కనక య్య, నందియా పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం




నవ తెలంగాణ- దుబ్బాక

ఎంపీ,బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం బీఆర్ఎస్ దుబ్బాక మునిసిపల్ ఇన్చార్జి గుండు భూపేష్ ఆధ్వర్యంలో పురపాలిక కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభాకర్ రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి చెందిందని మరింతగా అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి,బోడ చందు,హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే పేదలకు భరోసా

సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్



నవతెలంగాణ -సదాశివపేట

కేసీఆర్ సంక్షేమ పథకాలే పేదలకు భరోసా ఇస్తున్నాయని, సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సదాశివపేట మండలంలోని నిజాంపూర్, కోల్కూర్, పొట్టి పల్లి, మాలపాడ్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు మంగళహారతులు, పూల వర్షం, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడతానని, తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, వాటిని నమ్మవద్దని తెలిపారు. కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మూడోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయాలని అందుకు సంగారెడ్డి లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు అన్ని విధాల అండగా ఉండి సేవ చేస్తానని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మారెడ్డి, నవీన్ కుమార్, అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రాములు, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధవ రెడ్డి, అల్లం లలిత, సునీత సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడీల సుమిత్ర సుధీర్ రెడ్డి, నాయకులు రాజు, విజయభాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,సురేష్, కోల్కూర్ మాజీ సర్పంచ్ మాణిక్, నాయకులు నర్సింలు, రాజశేఖర్ రెడ్డి, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ





నవతెలంగాణ-అమీన్‌పూర్

పటాన్‌చెరు నియోజకవర్గం సీపీఎంను గెలిపించాలని కోరుతూ అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండే మార్కెట్ నుంచి శుక్రవారం ఆ పార్టీ అభ్యర్థి మల్లికార్జున్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. మల్లికార్జున్ నగర్, జయలక్ష్మి నగర్ ఫేస్ వన్, పేస్ టు, లక్ష్మీ సాయి మేడోస్ కాలనీ, మల్లారెడ్డి కాలనీ, బీరంగూడ పురవీధుల గుండా కృష్ణారెడ్డిపేట వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ ప్రాంత కార్మికుల సమస్యలపై సీపీఎం ఎన్నో సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తోందన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెల్పించాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ సమస్యలపై అనేక రకాల పోరాటాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, అమీన్ పూర్ మండల సిపిఎం నాయకులు, సిఐటియు నాయకులు, వివిధ కంపెనీల కార్మికులు, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆధారాలతో వస్తే ఎక్కడైనా చర్చకు సిద్ధం

బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి సవాల్



నవతెలంగాణ-చేర్యాల

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనపై వాస్తవాలు లేని ఆరోపణలు చేయడం తగదని, తాను భూకబ్జాలకు పాల్పడినట్లు ఆధారాలతో వస్తే ఎక్కడైనా చర్చకు సిద్ధమని జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సవాల్ విసిరారు. చేర్యాల మండల కేంద్రంలోని ప్రతాప్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను నీతికి నిజాయితీకి మారుపేరని, తపస్‌పల్లి నీళ్ల సిద్ది పేటకు వద్దన్నందుకు తనపై కక్ష కట్టారన్నారు. 15 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు లేకపోయినా ప్రజా సేవలోనే ఉన్నానని అన్నారు. చేర్యాల నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఊరూరా టిఆర్ఎస్ గద్దెలను ఏర్పాటు చేసి, జెండా ఎగరవేసింది తానేనని తపస్ పల్లి రిజర్వాయర్ నీళ్లను మన నియోజకవర్గానికి కాకుండా సిద్దిపేట నియోజకవర్గానికి తీసుకువెళ్తానంటే, తాను ఒప్పుకోలేదని అందుకే తనపై కక్షపూరితంగా వ్యవహరించి పార్టీ నుండి సస్పెండ్ చేశారని వాపోయారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం,ఆర్.పరమేశ్వర్, పుర్మ ఆగం రెడ్డి పాల్గొన్నారు.అంతకుముందు చేర్యాల పట్టణంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్ నుంచి అంగడి బజారు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

కేసీఆర్ సర్కార్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

రఘునందన్ రావు జూటామాటలు నమ్మొద్దు

దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురుతుంది

మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్



నవతెలంగాణ-తొగుట

చందాలతో తొగుటలో నిర్మించిన కిసాన్ భవన్ బిర్యానీ భవన్‌గా, నేడు కాంగ్రెస్ భవన్‌గా మార్చారని మాజీ ఎమ్మెల్సీ పారూక్ హుస్సేన్ విమర్శిం చారు. శుక్రవారం మండలంలోని లింగంపేట, తుక్కాపూర్, ఎల్లారెడ్డి పేట, వడ్డెర కాలనీ, పెద్ద మసాన్‌పల్లి గ్రామాలలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృద్వి కృష్ణారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప ఎన్నికలలో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఎమ్మెల్యే రఘునందన్ దుబ్బాక నియోజకవర్గానికి ఓరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. దుబ్బాక ప్రజలకు సేవ చేయాలని వస్తే నాన్నను చంపాలని చూశారని, ఇది న్యాయమా అని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృథ్వీ కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి,వైస్ ఎంపీపీ భాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వైస్ చైర్మన్ దోమల కొమురయ్య,కంది రామ్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యుడ్ ఎండి కలీమెద్దీన్, రైతు బంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లా రెడ్డి,కుంభాల శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం అధ్య క్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,మెట్టు వరలక్ష్మి స్వామి .మంగ రేణుక నర్సింలు, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మష్టి సుమలత కనకయ్య పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు చెప్పే అసత్య ప్రచారాలు నమ్మొద్దు

ఎంపీ ప్రభాకర్ రెడ్డి సతీమణి కొత్త మంజులత



నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఎన్నికలవేళ ప్రతిపక్షాలు చెప్పే అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లలో సీఎం కేసీఆర్ తో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి జరిగిందని, పనిచేసే నాయకుడికే ప్రజలు పట్టం కట్టాలని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటగిరి తండా, శిలాజి నగర్, గంభీర్ పూర్, మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట, ధర్మాజీపేట, చేర్వపూర్ వార్డుల్లో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్, గత ఎన్నికల్లో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే ఈ నియోజకవర్గానికి పైసా పని చేసింది లేదని ఆరోపించారు. తనకు గంభీర్పూర్ తో అనుభవం ఉందని తనను అభిమానంతో ఆదరించి స్వాగతం పలికిన గంభీర్ పూర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గిట్టని వాళ్లు చెప్పే మాటలు నమ్మొద్దని సూచించారు. మీ నాయకుడైన ప్రభాకరన్నను తొలిసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి దుబ్బాకలో తిరిగి గులాబీ జెండా ఎగురవేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి ఉన్నారు.

వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట
వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను కాంగ్రెస్ నాయకులు ఆశీర్వది ంచారు. శుక్రవారం మండలంలోని పెద్దమసాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కూచి మహిపాల్ రెడ్డి అన్న కుమారుడి వివాహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి, ఎంపీపీ లత నరేందర్ రెడ్డి,నాయకులు నిరంజన్ రెడ్డి, కురందరి నవీన్, మెట్టు సురేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వెంకటేశ్వర్లుకు పుట్టగుంట బాల సాహిత్య పురస్కారం

నవతెలంగాణ-సిద్దిపేట
పుట్టగుంట బాల సాహిత్య పీఠం వారి బాల సాహిత్య పురస్కారాన్ని సిద్దిపేటకు చెందిన బాల సాహితీవేత్త పెందోట బాల సాహిత్య పీఠం అధ్యక్షులైన పెందోట వెంకటేశ్వర్లుకు ఈ సంవత్సరం ప్రకటించారు. డిసెంబర్ 10న తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాదులో అందజేయనున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. బాలసాహిత్యానికి చేస్తున్న సేవలకు ఇది ఒక గణ పురస్కారమన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి , గరిపల్లి అశోక్ కుమార్, ఎన్నవెల్లి రాజమౌళి, బైతి దుర్గయ్య, వరుకోలు లక్ష్మయ్య, ఉండ్రాళ్ళ రాజేశం, యాడవరం చంద్రకాంత్, మిట్టపల్లి పరశురాములు, అని శెట్టి సతీష్ అభినందించారు.

రాష్ట్రస్థాయి హెచ్‌జీఎఫ్ క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-సిద్దిపేట
జిల్లాలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాలబాలికల టెన్నికాయిట్ విభాగంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇబ్రహీంనగర్ విద్యార్థి మహేష్ మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ పద్మాలత, ఎస్ జి ఎఫ్ సిద్దిపేట జిల్లా సెక్రెటరీ పన్యాల రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

బడుగులను అణచివేసిన ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి



నవతెలంగాణ-బెజ్జంకి
బడుగు బలహీన వర్గాల ప్రజలను అణిచివేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికా ర్జున్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాసూరి మల్లికార్జున్ మాట్లాడారు. పదేండ్లు పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, జాతీయ ఉపాధి హామీ నిధులను దారిమళ్లించి అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగానికి పాల్పడి మిషన్ కాకతీయ, హరితహారం కార్యక్రమాలకు కేటాయించి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని అణిచివేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వా నిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం అందించ డంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

గజ్వేల్ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



నవతెలంగాణ -గజ్వేల్
గజ్వేల్ అభివృద్ధి కేసీఆ ర్‌తోనే సాధ్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఏడో వార్డు కౌన్సిల్ సభ్యులు కూరాకు ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏడో వార్డులో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వార్డు అభివృద్ధి జరిగిందన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో భారీ మెజార్టీ తీసుకొస్తానని ఆయన అన్నారు.

పోలింగ్ బూతులవారీగా ప్రచారం



నవతెలంగాణ- గజ్వేల్
ముత్రాజ్పల్లి గ్రామ 200 పోలింగ్ బూత్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ శు క్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. ముత్రాస్ పల్లి, సంగాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన వస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఐదో వార్డులో భారీ మెజార్టీ తీసుకొచ్చేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

అభివృద్ధి అంటే తెలియని వ్యక్తులు మాట్లాడటం సిగ్గుచేటు

- రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-గజ్వేల్
అభివృద్ధి అంటే ఏమిటో తెలియని వ్యక్తులు కూడా మాట్లాడటం సిగ్గు చేటని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజులు వందమంది కిపైగా మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు మాట్లాడాలన్నారు. పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించిందని, గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమీ ఒరగబెట్టిందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. రెండుసార్లు సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేసి ఎంతో అభివృద్ధి చేశారని, మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. కండ్లు ఉండి ప్రతిపక్షాలు అభివృద్ధిని చూడక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా గజ్వేల్ గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు రవీం దర్రావు, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, ఎంపీటీసీ అశోక్, రైతుబంధు సమితి సభ్యులు రాజా గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు వేణు మనోహర్ రావు పాల్గొన్నారు.

రూ.1.45 లక్షల పట్టివేత



నవతెలంగాణ-తొగుట: వెంకట్రావు పేట చెక్‌పోస్టు వద్ద రూ.1.45 లక్షలు సీజ్ చేశామని డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏ.సాయి కుమార్, ఇస్సా నగర్, బీబీపేట్‌కు చెందిన వ్యక్తి గజ్వేల్ నుంచి బీబీపే ట్‌కు స్విఫ్ట్ కారులో వెళ్తున్నారు. వెంకట్రావుపేట ఎక్స్‌రోడ్ చెక్‌పోస్ట్ వద్ద వాహనం తనిఖీ చేయగా రూ.1. 45 లక్షలు పట్టుబడ్డా యని తెలిపారు. పోలీస్ సిబ్బంది రమణ మూర్తి, అజయ్, ఉమ ఉన్నారు.

కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్
రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని సర్పంచ్ హంసకేతన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరింత అభివృద్ధి జరగాలంటే మూడోసారి సీఎం కేసీఆర్ రావాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి మంత్రి హరీశ్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోత్కు రవి, ఎంపీటీసీ జ్యోతి దేవేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కంతుల మల్లేశం, యూత్ అధ్యక్షులు శివప్రసాద్ , మాజీ సర్పంచ్ బిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు కుర్మ నరేష్, సురేష్, పోచంపల్లి నరేష్ ,దుంపటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా నిలుస్తాం



నవ తెలంగాణ-మిరుదొడ్డి
బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి అండగా ఉంటామని అల్వాల గ్రామ మైనార్టీలు ప్రకటించారు. వైస్ ఎంపీపీ పోలీసు రాజులు మైనార్టీ సోదరులతో కలిసి శు క్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని మళ్లీ మనతో కలిసి త్వరలో రావాలని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గంలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని ముస్లింలు హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షులు అంబటిపాలెం శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షులు నానం గణేష్, నిమ్మ నితిన్, సాదక్, మంగలి ఉపేందర్, రంజిత్ పాల్గొన్నారు.

సకాలంలో పోస్టల్ బ్యాలట్ అందించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ

నవతెలంగాణ-చేర్యాల
రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు తక్షణమే పోస్టల్ బ్యాలట్ అందించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ కోరారు. చేర్యాల మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో పోస్టల్ బ్యాలట్ ముందే అందించి మండల కేంద్రంలో ఓటు వేసే.. పోస్ట్ ద్వారా పంపించే అవకాశం ఉండేదని తెలిపారు. ఈ ఎన్నికల్లో మాత్రం వారి నియోజకవర్గ కేంద్రానికి వెళ్లి వేయాలని కోరుతున్నారని తెలిపారు. దీంతో ఉద్యోగస్తులు చాలా అసౌకర్యానికి గురికావాల్సి వస్తోందన్నారు. తద్వారా వారి ఓటును వినియోగించుకునే హక్కును కాలరాయడమే అవుతుందన్నారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న జనగామ నియోజకవర్గ పోలింగ్ సిబ్బంది ఫారం 12 ద్వారా అప్లై చేసుకున్నప్పటికీ వారికి పోస్టల్ బ్యాలట్ ఇవ్వకుండా జనగామ వరకు వెళ్లి ఓటు వేయాలని అంటున్నారని, గతంలో ఎక్కడ ఎన్నికల విధులు నిర్వహిస్తే అక్కడే రిటర్నింగ్ అధికారి వారికి ఓటును అందించేవారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అలాగే అందించి ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని, ఓటువేసే సమయాన్ని కూడా పెంచాలని కోరారు.

మున్సిపల్ అభివృద్ధిని చూసి ఓటేయండి



నవతెలంగాణ-గజ్వేల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని గజ్వేల్ మండలం బురుపల్లి సర్పంచ్ ఒంటెరు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ని పలు వార్డుల్లో ఆయన కౌన్సిల్ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందో ప్రజలు ఆలోచించాలన్నారు. కనీసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మార్గమధ్యంలో ఉన్న బ్రిడ్జి కూడా నిర్మించలేదని ఆయన ఆరోపించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంగధాంపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట
సిద్దిపేట పట్టణ 3వ వార్డు రంగధాం పల్లిలో శుక్రవారం సిద్ది పేట బీఆర్ఎస్ అభ్య ర్థి, మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా స్థానిక వార్డు కౌన్సిలర్ వంగ రేణుక-తిరుమల్‌రెడ్డితో కలిసి ఇంటింటికి కలియతిరుగుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ప్రచారం నిర్వహిం చారు. రంగధాంపల్లిలోని అన్ని కుల సంఘాల నాయకులు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో హరీశ్‌రావుకి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేసి రాజనర్సుకు అందజే శారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సీఎం



నవతెలంగాణ-గజ్వేల్
నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో పెద్దమ్మ ఆలయ నిర్మాణం కోసం మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకుపోతామని మార్కెట్ కమిటీ చైర్మ న్ మాదాసు శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం జాలిగామలో శ్రీ పెద్దమ్మ ఆలయ ప్రధాన ద్వార శంకు స్థాపనకు వారు హాజరై మాట్లాడారు. గ్రామ దేవతల ఆశీ స్సులు ఉంటేనే పాడి పంటలు సమృద్ధిగా పండు తాయన్నారు. నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్వా హకులు ఆంజనేయులు, కృష్ణ, భిక్షపతి పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శుల నియామకం





నవతెలంగాణ-చేర్యాల
చేర్యాల, మద్దూ రు, కొమురవెల్లి దూల్మిట్ట మండలాల ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని వాసవిగార్డెన్‌లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొ ంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంత రం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొహమ్మద్ సలీం పాషా, ప్రధాన కార్యదర్శిగా బిజ్జ రాము, కోశాధికారిగా జిల్లా వెంకటేశం, ఉపాధ్యక్షులుగా ఆలేటిరవి, కొయ్యడ సంజీవులు, సంయుక్త కార్యదర్శిలుగా యేల శ్రీనివాస్, ఆతిన మధు, కార్యవర్గ సభ్యులుగా నవజీవన్, జీడికంటి సుధాకర్, తాడెం వెంకట స్వామి, సాముల పల్లి రాజు, దువ్వల మల్లేష్ సలహా దారులుగా ఆడెపు మధు, మొయిన్ అతర్ ఉస్మానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 25-11-2023 | www.navatelangana.com

సేవ చేయాలనుంది ఆశీర్వదించండి

- సంగల్ల లక్ష్మయ్య ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం
- ట్రస్ట్ చైర్మన్ సంగల్ల కిరణ్ కుమార్







నవతెలంగాణ-కౌడిపల్లి

తన సొంతంగా సంపాదించుకున్న దానిలో నుంచి సమాజ సేవ చేసి తమ తాత అయిన సంగల్ల లక్ష్మయ్య ట్రస్టు ద్వారా సమాజ సేవ చేయాలని ముందుకు వస్తున్నానని ట్రస్ట్ చైర్మన్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కౌడిపల్లి మండల పరిధిలోని సలాబత్ పూర్ గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ం మారుతున్న సమాజంలో ప్రతి యువకుడు నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడంలో ముందుకు రావాలని ఆయన కోరారు. సంపాదించిన కొంతలో సమాజ సేవకు ఖర్చు చేయాలని భావిస్తున్నానని గత సంవత్సర కాలంగా గ్రామంలో దర్గా, చర్చి, పోచమ్మ గుడి, వద్ద తన సొంత డబ్బులతో బోర్లు వేయించి బోర్ మోటార్ కూడా బిగించామన్నారు. దాని ద్వారా గ్రామంలో ఎస్సీ కాలనీ బీసీ కాలనీ వాసులు కూడా త్రాగునీరు అందించామని ఆయన తెలిపారు. మర్రిచెట్టు తండాలో సేవాలాల్ మహారాజ్ గుడికి రూ.30 వేలు ఉమ్మడి గ్రామపంచాయతీలో గత రెండు నెల క్రితం జరిగిన గణేష్ ఉత్సవాలలో తన సొంత డబ్బులతో 11 వినాయకులను ఇప్పించామన్నారు. 11 రోజులు అన్నదానం భజనలు భక్తిశ్రద్ధలతో చేయించామన్నారు. బతుకమ్మ దసరా పండగలలో దుర్గామాత విగ్రహాన్ని ఇప్పించామని తెలిపారు. రానున్న రోజులలో లక్ష్మయ్య ట్రస్ట్ ద్వారా మండలంలో ఏ గ్రామంలోనైనా ఎవరైనా మృతి చెందితే ట్రస్టు ద్వారా రూ.5000 అందిస్తామన్నారు. నిరుపేద యువతి వివాహాలకు పుస్తె మట్టెలను అందించాలని నిర్ణయించుకున్నామని ఆయన తెలిపారు. నిరుపేద కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులను అందిస్తామన్నారు. నిరుపేద యువతీ యువకులు ఉన్నతమైన చదువులకు కోసం తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి మంచి విద్యను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని జామియా మస్జిద్ లో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, నవతెలంగాణ జర్నలిస్ట్ సలీం షేక్, ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్ ఖురేషి, సలీం షేక్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమానంగా కలిపించిన హక్కు ఓటు హక్కు అని, మనకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే హక్కు మనకు ఉన్నదని అని, ఓటు వజ్రాయుధం అని దానిని వృధా కానివ్వకూడదని వివరించారు. ప్రతి వ్యక్తి ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా భాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళల ను, వృద్ధుల ను పోలింగ్ కేంద్రాల కు తీసుకుని వెళ్లి ఓటు వేసేలా చైతన్య పరచాలని, కొత్త ఓటర్లకు ఎన్నికల విధానంపై అవగాహన కల్పించాలన్నారు. వివిధ చోట్ల బ్రతుకు తెరువు కోసం వెళ్లి, గ్రామంలో ఓటరుగా ఉన్న వారిని సంప్రదించి ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మహ్ఫూజ్ ఆలం, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ రబ్బానీ, వార్డు సభ్యులు ఎండీ ఫరీద్, ఎండీ జమీర్, ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ బాఖర్, మస్జిద్ కమిటీ సభ్యులు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన మెదక్ జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తానన్నారు .ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనను మెదక్ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రెడ్డితో పాటు నాయకులు, ఆంజనేయులు గౌడ్‌ను అభిమానులు ఆంజనేయులు గౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



చెరుకు విజయం కోసం సతీమణి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

పట్టణంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీమణి చెరుకు అర్పిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్పిత మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తామన్నారు. ప్రజలలో కూడా మంచి స్పందన వస్తుందన్నారు. ఓటర్లు ఈ సారి మార్పు కోరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. మహిళా నాయకురాలు మంజుల, మండల ఇంచార్జీ కో ఆర్డినేటర్ బాలరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల మైనారిటీ అధ్యక్షుడు రఫీఖ్, మండల కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, ఫిషర్ మెన్ అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోహిత్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగెగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మైనంపల్లి రోహిత్‌ను గెలిపించాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ ఎంతో మంది వీరుల ఆత్మ బలిదానాల ప్రతిఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమన్నారు. లక్షల కోట్ల అప్పులు చేస్తూ ప్రతి ఒక్కరిపై లక్షన్నర అప్పు చేశారన్నారు. అభివృద్ధి మాత్రం మరిచారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీతోనే రాష్ట్ర అభివృధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మెదక్ ఎమ్మెల్యేగా మైనంపల్లి రోహిత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మున్నూర్ కాపు సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహులు, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళ చిన్నకృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చెప్యాల బాలాజీ, వార్డు సభ్యులు నరసింహులు, శివ్వాల చంద్రం, వెంకటేశం, శ్రీరామ్, మల్లేశం, వెంకట రాజు, శ్రీరామ్, భారత్ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణ గౌడ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను గెలిపించుకుందాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండలం లోని గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుందామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని ఉమ్మాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. సతీష్ కుమార్ నాలుగో నెంబర్ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ గ్రామాల అభివృద్ధి పనులను, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. పేద ప్రజలకు అండగా నిలిచే సతీష్ అన్నను గెలిపించాలని కోరారు.

పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ -దుబ్బాక /దుబ్బాక రూరల్

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ,కాంగ్రెస్ నాయకులు పట్నం కిషన్, అచ్చంగారి లింగంతోపాటు మరో 15 మంది శుక్రవారం మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ సర్కారు హయాంలోనే తెలంగాణలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, గ్రామాధ్యక్షుడు అచ్చంగారి రాజు, మాజీ సర్పంచ్ రామానుజం గౌడ్, సీనియర్ కార్యకర్తలు కుమ్మరెంకు శ్రీనివాస్, జనగామ పర్శరాములు, చుక్క వెంకటస్వామి, పట్నం రామస్వామి పలువురున్నారు.

గజ్వేల్ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ దశాదిశాలను మార్చిన అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ అని మూడోసారి అధిక మెజారిటీతో ప్రజలు గెలిపించుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ కౌన్సిలర్ బొల్లుపల్లి బాలమణి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకుడికి ప్రజలు పట్టం కడతారన్నారు. వారికి ఎన్ని మాయమాటలు చెప్పినా వారు ఓటు ద్వారా ప్రతిపక్షాలకు గుణపాఠం చెబుతారన్నారు. గజ్వేల్ ప్రజలు తెలివైన వారిని ఎవరికి పట్టం కట్టాలో, ఎవరిని ఇంటికి పంపాలో వారికి తెలుసన్నారు. గజ్వేల్ అభివృద్ధి తన ధ్యేయంగా సీఎం కేసీఆర్ 10 ఏళ్లుగా నిర్విరామంగా శ్రమించారన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి తమకు పట్టం కట్టాలని ఎంతో ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు.

మాదిగలు బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేయవద్దు



నవ తెలంగాణ-రాయపోల్

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయవద్దని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్చార్జ్ డప్పు శివరాజు మాదిగ అన్నారు. శుక్రవారం రాయపోల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మాదిగలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసి మోసపోవద్దన్నారు. మందకృష్ణ మాదిగ రఘునందన్ రావుకు ప్రచారం చేయడం సిగ్గుచేటు.మంద కృష్ణ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బాలిగారి కృష్ణ, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు జంగపల్లి సాయిలు,నాయకులు ఎల్లం, మాసాన్ పల్లి రాజు, ఇస్తారి, కరుణాకర్,నరేష్, నరసింహులు, ప్రసాద్, కనకయ్య, మధుసూదన్, కుమార్, ప్రశాంత్, రాజు, వినోద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.